జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 22 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10



## ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మీట్ యువర్ ఎస్పీ

### - రేపు డిండి పోలీస్ స్టేషన్లో అందుబాటులో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



**నల్గొండ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)**ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా రేపు అనగా శనివారం డిండి పోలీసు స్టేషన్లో ఉదయం 11.00 గంటలకు మీట్ యువర్ యస్పి కార్యక్రమాన్ని నిర్వహించానున్నారని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుల యొక్క ఫిర్యాదులను పోలీసు స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ఆ మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల గురించి ఎస్పి ని స్వయంగా కలిసి దరఖాస్తులు సమర్పించేందుకు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బీసీ వెల్ఫేర్‌లో...
# ఎంక్వాయిరీ..!






- ఎంక్వయిరీ కి హాజరైన హాస్టల్ వార్డెన్లు, వర్కర్లు
- విషయాన్ని దాటే వేసిన ఎంక్వయిరీ అధికారి
- శాఖపరమైన చర్యలు ఏమవునో.?
- అర్హులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్

<u>నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:</u>
నల్లగొండ జిల్లాలోని బిసి సంక్షేమ హాస్టల్లలో **62** మందికి పైగా వర్కర్ల నియామకంలో చేతులు మారిన లక్షల రూపాయల అవినీతి, అక్రమాలపై గత మార్చి నెల లో విద్యార్థి సంఘ నాయకులు అప్పటి బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్, జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ

వివరాలు 2లో..



### పిఓ,ఎపిఓ,ఓపిఒ,యమ్ఒ లకు ..
## ఎమ్మెల్సీ ఓటింగ్ పై శిక్షణ తరగతులు

**ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):**ఎన్నికల విధులను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో పిబ్రవరి 27 న నిర్వహించబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పి ఓ,ఎ పి ఓ,ఓ పి ఒ,మైక్రోఅబ్జర్వర్ లకు నిర్వహించిన శిక్షణలో జిల్లా

వివరాలు 5లో..

## నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

- ఆసుపత్రి ఆవరణలోని షెడ్డు లో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం
- నిన్న చనిపోయి ఉంటుందని అంచనా
- దుర్వాసన వస్తుండడంతో గుర్తించిన రోగులు

వివరాలు 2లో..



## సమస్త సమస్యలకు అంతిమ పరిష్కారం సోషలిజం

### ప్రపంచం చూపు సోషలిజం వైపు

### సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



**నాంపల్లి,ఫిబ్రవరి,21(ప్రజా జ్యోతి):** ప్రపంచం చూపు సోషలిజం వైపు చూస్తుందని, సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం అంతిమంగా సోషలిజవే ంనని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలో రెడ్ బుక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు . ఈ దేశంలో పేదరికం, నిరుద్యోగం, తీవ్రమైన ఆర్థిక అసమానతల తో పాటు సమస్త సమస్యలకు అంతిమ పరిష్కారం సోషలిజం మాత్రమేనని వారన్నారు. 1848లో మార్క్స్ ఎంగిల్స్ రాసిన కమ్యూనిస్టు మేనిఫెస్టో ప్రపంచ చరిత్ర గతిని మార్చిన ఒక మహా పుస్తకమని దాని ఆధారంగానే ఈ ప్రపంచంలో అనేక విప్లవాలకు అంకురార్పణ జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశ సంపదను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు ధారా దత్తం చేస్తుందని విమర్శించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50 లక్షల 65 వేల 345 కోట్ల బడ్జెట్ కార్పొరేట్ శక్తులకే తప్ప దేశ ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్ర మౌళి,చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, మండల కమిటీ సభ్యు లు వెంకటేశ్వర్లు, లింగయ్య, నాగరాజు, సైదులు, కాశయ్య పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### -ప్రిన్సిపాల్ ఉషారాణి

**నిడమనూరు, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):2**024- 25 ఏడాదికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న గురుకుల 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ,6-9వతరగతి వరకు ఖాళీ సీట్లుకు పరీక్ష లు నిర్వహించనున్నారు. అదేవిధంగాఈనెల 23న జరిగే పరీక్ష కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిడమన ూరు గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఉషారాణి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పరీక్ష కేంద్రం సెంటర్ కోడ్-252516 (ఎస్ఆర్ టిఐ ఎస్ టి )% or( SRTIST%) )స్వామి రామానంధ తీర్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీలో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ప్రవేశ పరీక్ష సమయం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు. పరీక్ష సమయానికి విద్యార్థులు ఒక గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు బాల్ పాయింట్ పెన్నులు, హాల్ టికెట్స్ ,పరీక్ష ప్లాంట్ ,తప్పనిసరిగా పరీక్షకు తీసుకొని రావాలని విద్యార్థులకు తెలిపారు .ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్స్ పాల్ ఉషారాణి పేర్కొన్నారు.

## తాడ్వాయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపన....



**మునగాల ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):-**మునగాలజి మండలంలో తాడ్వాయి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ?పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపన చేసి ముగ్గులు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ హౌసింగ్ అధికారి మూర్తి, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్,ఎంపిఓ దార శ్రీనివాస్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వసంత, కార్యదర్శి రామానాయక్, మాజీ వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు వట్యావుల సైదులు, గట్టు ఉపేందర్ రావు,కొండమీది గుర్వయ్య,సోమపంగు గోపి,కొల్లిశెట్టి నాగరాజు, భూక్యా బిక్షం, సూతరి మేస్త్రి లు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ లో ఎంక్వయిరీ..!

### ఎంక్వయిరీ కి హాజరైన హాస్టల్ వార్డెన్లు, వర్కర్లు

### విషయాన్ని దాటే వేసిన ఎంక్వయిరీ అధికారి

### శాఖపరమైన చర్యలు ఏమవునో.?

### అర్హులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్






**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**నల్లగొండ జిల్లాలోని బిసి సంక్షేమ హాస్టల్లలో 62 మందికి పైగా వర్కర్ల నియామకంలో చేతులు మారిన లక్షల రూపాయల అవినీతి, అక్రమాలపై గత మార్చి నెల లో విద్యార్థి సంఘ నాయకులు అప్పటి బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్, జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అవినీతి, అక్రమాలపై వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. కాగా శుక్రవారం అవినీతి అక్రమాలపై నల్లగొండ బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో ఎంక్వయిరీ జరిగింది. ఎంక్వయిరీ అధికారి బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జి. ఆశయ్య ఎంక్వయిరీ చేశారు. ఎంక్వయిరీ కి 18 మంది హాస్టల్ వార్డెన్లు, 31 మంది వర్కర్లు మాత్రమే హాజరైనట్లు తెలిసింది. అయితే ఈ ఎంక్వయిరీ సాఫీగా జరిగిందా? బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారా? అనేది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే అర్హులకు న్యాయం జరగకపోతే ఉద్యమాలు చేస్తామని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి. గతంలోనే అనేకమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని, ఫిర్యాదులను పక్కకు పెట్టారని కావాలనే ఇంత కాలానికి ఎంక్వయిరీ చేస్తున్నారని మండిపడుతున్నారు.

**విషయం దాటవేత...**

ఎంక్వయిరీ విషయాన్ని కనుకునేందుకు ఎంక్వయిరీ అధికారి ఆశన్న ను ఫోన్ లో సంప్రదించగా ఎంక్వయిరీ విషయాన్ని దాటవేశారు. వారం రోజుల్లో ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని మాత్రమే పేర్కొన్నారు. ఎంక్వయిరీ కి ఎంత మంది హాజరయ్యారు అనే విషయం కూడా చెప్పలేదు.

# నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

### ఆసుపత్రి ఆవరణలోని షెడ్డు లో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

### నిన్న చనిపోయి ఉంటుందని అంచనా

### దుర్వాసన వస్తుండడంతో గుర్తించిన రోగులు



**నల్లగొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:**నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో దారుణం వెలుగు చూసింది. శుక్రవారం ఆసుపత్రి ఆవరణలోని షెడ్డులో గుర్తుతెలియని వృద్ధురాలి (75) మృతదేహం లభ్యమైంది. నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రి షెడ్డులో వృద్ధురాలు మృతి చెందినా ఆసుపత్రి సిబ్బంది గానీ, ఆసుపత్రికి వచ్చేవారు ఎవరూ గాని గుర్తించకపోవడం గమనార్హం. శుక్రవారం మధ్యాహ్నం షెడ్డు నుండి దుర్వాసన వస్తుండడంతో గుర్తించిన వారు షెడ్డులో చూడగా వృద్ధురాలి మృతదేహం కనిపించింది. విషయాన్ని ఆసుపత్రి సిబ్బందికి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన షెడ్డులో ఉన్న మృతదేహాన్ని పోస్టుమార్టం రూముకు తరలించారు. విషయం బయటకు పొక్కకుండా ఆసుపత్రి సిబ్బంది గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించారు. కాగా మృతి చెందిన వృద్ధురాలి వివరాలు తెలియ రాలేదు. వృద్ధురాలు చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిందా లేక అనాధగా ఉంటూ షెడ్డులో తలదాచుకుందా అన్న వివరాలు విచారణలో తెలాల్సి ఉంది.

# క్రీడాస్థలంకు ముమ్మర ఏర్పాట్లు



**రామన్నపేట,ఫిబ్రవరి 22 (ఆంధ్రప్రభ)** రామన్నపేట పట్టణం భువనగిరి రోడ్డులో గల లోతుకుంటను మిని స్టేడియంగా ఏర్పాటుచేసి క్రీడలకు ప్రోత్సాహం అందించాలని పట్టణ యువకులు ఇటీవల ఎమ్మెల్యే వేముల వీరేశంకు తెలియజేశారు. వెంటనే స్పందించి మండల నాయకులకు సమాచారం అందించారు. వారు ఈరోజు జెసిబి సహాయంతో కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించి క్రీడా ప్రాంగణం కు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ లోతుకుంటను మినీ స్టేడియంగా ఏర్పాటు చేయాలని చదును చేయించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణం తరువాత ఈ స్టేడియంను పట్టించుకునే నాధుడే కరువయ్యారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ఈ కుంటను క్రికెట్ ప్రాంగణంగా మార్చాలని ప్రయత్నంలో భాగంగా ఈరోజు స్థానిక నాయకులు జెసిబి తో చదును చేయించారు. పట్టణ యువకులువారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జెల్లా వెంకటేష్, గోదాసు పృథ్వీ రాజ్, ఎండి నాసర్, పట్టణ అధ్యక్షుడు జమిరోద్దీన్, ఎండీ అక్రమ్, కోట సుధాకర్, గొలుసులు ప్రసాద్, ఎండీ కరీం,తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

## ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచూ ..

# దాడులు నిర్వహించాలి

### ఎవరైనా కల్తీ కి పాల్పడితే సీజ్ చేయడమే కాకుండా, కేసులు నమోదు చేయాలి

### అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** హెూటల్లు, రెస్టారెంట్లు, మాల్స్, చిన్న చిన్న బండి కోట్లు తదితర ప్రదేశాలలో కల్తీ ఆహార పదార్థాల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచూ దాడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చికెన్ విషయంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి సంయుక్తంగా పనిచేయాలని అన్నారు. ఎక్కడైనా రెస్టారెంట్లు, హెూటల్లు బడ్డీ కోట్లు, తోపుడు బండ్ల వారు వాడిన నూనెలను తిరిగి వాడడం, అలాగే కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాల ను వాడటం వంటివి చేయకుండా తరచూ దాడులు నిర్వహించాలని, ఎవరైనా అలాంటి వాటికి పాల్పడితే సీజ్ చేయడమే కాకుండా, కేసులు నమోదు చేయాలని చెప్పారు. ఈ విషయంపై ఫుడ్ సేఫ్టీ జోనల్ అధికారి జ్యోతిర్మయి మాట్లాడుతూ ఇప్పటివరకు అభద్రత ఆహార పదార్థాలను వినియోగించినందుకుగాను నల్గొండ జిల్లాలో 16 కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో కేజీబీవీలు, అంగన్వాడీలు జిజిహెచ్ తదితర సంస్థల్లో పెద్ద ఎత్తున విద్యార్థులకు, పేషెంట్లకు భోజనం సరఫరా చేస్తున్నారని అప్పుడప్పుడు వీటన్నిటిని తనిఖీ చేయాలని, అలాగే హాస్టల్లు ఇతర భోజనం సరఫరా చేసే అన్ని చోట్ల తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇకపై తరచు ఫుడ్ సేఫ్టీ మీటింగ్ లు నిర్వహించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ఎవరైనా కల్తీ ఆహార సరుకులు, ఆహారాన్ని అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలలో అలాంటి వస్తువులు వాడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, మరొకరు అలాంటి వాటికి పాల్పడకుండా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని ఆమె ఆదేశించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి శ్రావణ్, డిఈఓ బిక్షపతి, ఎస్బి డీఎస్పీ రమేష్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## వ్యక్తిగత ప్రమాద బీమా పథకం ప్రతి కుటుంబానికి బీమా



**మునగాల ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోని గణపారం రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద శుక్రవారం మునగాల తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.పి.పి. యమ్.మేనేజర్ మణికంఠ మాట్లాడుతూ ఏడాదికి రూ 550 తో ప్రమాద బీమా చేయించుకుంటే ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటుంబానికి రూ 10 లక్షల ఆర్థిక భరోసా అందుతున్నారు. 18 నుంచి 65 ఏండ్ల లోపు వారు ఎవరైనా పాలసీ చేయించుకోవచ్చు అని తెలిపారు,మరింత సమాచారం కొరకు దగ్గరలోని పోస్టాఫీస్ లో సంప్రదించాలని కోరారు. పాలసీ తీసుకున్నవారికి ప్రమాద జరిగితే ఐ.పి.డి కింద ఒక లక్ష వరకు రీఎంబర్స్మెంట్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్. పి.యమ్ దయాకర్ , బి.పి ఎం.హరిప్రసాద్, రామ నర్సయ్య, నాగార్జునపు.బ్రహ్మాచారి, నరేష్, అబెద, ముని, మోతీలాల్, సందీప్, సాయిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట,ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి)**రామన్నపేట మండలం రంగమ్మగుడెం గ్రామానికి చెందిన సూదగాని బాలయ్య కుమార్తె వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృధ్వీరాజ్, పిట్ట వెంకటరెడ్డి, గెగెనపల్లి నరేందర్ రెడ్డి, బుచ్చిబాబు, ఎండి అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి





**చౌటుప్పల్, ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి )** రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన చౌటుప్పల్ మున్సిపల్ పరిధి వలిగొండ రోడ్డు వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. సీఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కొయ్యలగూడెం కు చెందిన కొయ్యడి సత్యనారాయణ - నందిని ( 34 ) దంపతులు వలిగొండ మండలం గొల్లపల్లి లోని ఆడపడుచు వద్దకు వెళ్లి ద్విచక్రవాహనం పై తిరిగి వస్తున్నారు .వలిగొండ రోడ్డు వద్ద రోడ్డు క్రాస్ చేస్తూండగా విజయవాడ వైపు నుంచి వస్తు న్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడం తో నందిని అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**పాలకవీడు, ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి ):**ప్రతి ఒక్కరూ మాతృభాష పరిరక్షణ కోసం కృషి చేయాలని పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జడ్పీహెచ్ఎస్ పాలకవీడు పాఠశాల లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా మాతృభాష పరిరక్షణ కోసం కృషి చేస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు మరియు వ్యాసరచన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సైదులు, నాగేశ్వరరావు, సుభాషిని, రెహమా, నరేష్, నాగరాజు, నర్సోజి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకవీడు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా పోతురాజు జ్యోతి

**పాలక వీడు, ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి ):** భారి నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల ఆశీస్సులతో వరుసగా రెండు సార్లు పాలకవీడు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన పోతురాజు జ్యోతిని కాంగ్రెస్ పార్టీ మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రెండో సారి ఎన్నిక కావడం పట్ల పాలకవీడు మండల వ్యాప్తంగా మహిళలు,పార్టీ శ్రేణులతో పాటు అనుబంధ సంఘాలు,ఆప్తులు,హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల మహిళా అధ్యక్షురాలు పోతురాజు జ్యోతి మాట్లాడుతూ రెండు సార్లు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తనను నియమించినందుకు మహిళలను ప్రోత్సహించి,గౌరవించిన ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దే అని కొనియాడారు. తన నియామకానికి సహకరించిన



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు,మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్,జిల్లా నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్ మండల మహిళా నాయకులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

## ఫిబ్రవరి 23న సైన్స్ టాలెంట్ టెస్ట్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):**విద్యార్థుల మనసులో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి టాలెంట్ టెస్టులు దోహదపడతాయని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు వనమాల వెంకటేశ్వర్లు అన్నారు. నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా ఆదివారం 23 న నిర్వహించే సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 23వ తేదీ ఆదివారం శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల వేదికగా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్టు కన్వీనర్ తల్లాడ రామచంద్రయ్య తెలిపారు. అన్ని రకాల ప్రభుత్వ,ప్రైవేటు,రెసిడెన్షియల్ పాఠశాలల్లోని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులం దరూ ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనవచ్చని తెలిపారు. సూర్యాపేట సైన్స్ ఫోరం మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సౌజన్యంతో జన విజ్ఞాన వేదిక వారు సేవాభావంతో నిర్వహిస్తున్న ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనుటకు విద్యార్థులంద´రూ ఎటువంటి పరీక్ష ఫీజు చెల్లించకుండానే ఉచితంగా పాల్గొనవచ్చని తెలిపారు. టాలెంట్ టెస్ట్ కొరకు గూగుల్ ఫారం ద్వారా https://forms. gle/snTrAcJvEYYDoXM 67 ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,పూర్తి వివరాలకు పరీక్ష కన్వీనర్,చరవాణి నెంబర్ 9912405371 లో సంప్రదించాలని తెలిపాం ు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా సీనియర్ నాయకులు వల్లపట్ల దయానం ద్,మారం నారాయణ రె డ్డి,డి.నా గరాజు,సోమ సురేష్ కుమార్,బి క్రాంతి కుమార్, అంకతి వెంక న్న,లి ంగమూర్తి,ంావిరాల చంద్రశేఖ ర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో నీటి సమస్యపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## -మునగాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు



**మునగాల ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల వ్యాప్తంగా గ్రామాలలో రానున్న వేసవి కాలంలో ఎలాంటి నీటి సమస్యలు ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మునగాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు అధికారులను కోరారు. గ్రామాలలో నీటి కొడతా రాకుండా ముందస్తుగా తెలియజేయాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, నీటిపారుదల శాఖ డి.ఈ ఆనంద్, ఏఈ రుత్విక్, మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్, ఏఈవోలు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ గుడి అభివృద్ధికి కృషి చేస్తా :ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)** ముత్యాలమ్మ గుడి అభివృద్ధికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హామీని ఇచ్చారు. పట్టణంలోని ఏడో వార్డులో గల బాబాసాహెబ్ గూడెం గ్రామంలో శుక్రవారం ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ గుడి చుట్టూ ప్రహరీ నిర్మించి, గుడి ప్రాంగణంలో సిసి ఏర్పాటు చేయిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోనీ రజిత శ్రీనివాస్, ప్రముఖ పారిశ్రామికవేత్త కందాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ ఒంటెపాక సరోజ శ్రీను, ఏసోబు అంబేద్కర్, బాలరాజు, వెంకన్న, మోహన్, జీవన్ కుమార్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# లింగమ్మ దినకర్మకు బియ్యం అందచేత



**నకిరేకల్ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)** నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన జిల్లా నరసయ్య సతీమణి జిల్లా లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు దిగోజు వెంకటాచారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, దినకర్మలకు తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ కోటగిరి రాధాకృష్ణ, జిల్లా సంపత్, మాగి శివ, సంద్ర సంతోష్,గాదె ప్రవీణ్,పుట్ట రాజు,జిల్లా సైదులు,జిల్లా చంద్రవర్ధన్, గాదె అర్జున్,గాదె సాయి, అయిటిపాముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి ఆలయంలో క్షీరాదివాసం

## - భారీగా తరలివచ్చిన భక్తులు



**హాలియా,ఫిబ్రవరి21(ప్రజా జ్యోతి)** హాలియా పట్టణంలోని శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా మూడవరోజు స్వామివారికి క్షీరాది వాసం కార్యక్రమం నంది వెలుగు శ్రీ బాలాజీ గురుకుల్,త్రీశతాదిక ప్రతిష్టాచార్యుల,రేపల్లె బృందం ఆధ్వర్యంలో శుక్రవారం.ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్షీరాదివాసం,పంచగావ్యాధివాసం, దాన్యాధివాసం,పంచయా శాదివాసం నిర్వహించారు రాత్రి జల్దా విశ్వనాథ్ జయరాములచే హరికథ గానం ఏర్పాటు చేశారు. క్షిరాధివాసానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి పాలతో అభిషేక నిర్వహించారు. స్వామివారికి పాలు ,ధాన్యం తీసుకువచ్చారు.వచ్చిన భక్తులు స్వాములకు బండి లక్ష్మీనారాయణ దాత సౌజన్యంతో అన్నదానం నిర్వహించారు.నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సురభి రాంబాబు ఆధ్వర్యంలో వారి సంఘం తరఫున రూ.25116/- స్వచ్ఛందంగా విరాళం అందజేశారు.కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, గౌరవాధ్యక్షులు కాకునూరి నారాయణ గౌడ్,పారిశ్రామిక వెత్త చిట్టిపోలు యాదగిరి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,ప్రముఖులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,కుందూరు వెంకట్ రెడ్డి, కార్యదర్శి వర్కాల సుధాకర్ రెడ్డి, కోశాధికారి రేపాల వెంకన్న, పేలపూడి బాలకృష్ణ,గౌని రాజా రమేష్ యాదవ్,వీరమల్ల శ్రీనివాస్ కాకునూరి చిన్న నారాయణ, రామాంజిరెడ్డి,చెన్ను వెంకటనారాయణ రెడ్డి,వడ్డే సతీష్ రెడ్డి,నెర్మటి వెంకట్ రెడ్డి,వీరమల్ల కృష్ణయ్య,తరి రాము,నులక వెంకట్ రెడ్డి,కొమ్మనబోయిన చంద్రశేఖర్,సముద్రాల దామోదర్, రిమ్మలపూడి రామకృష్ణ,శ్రీనివాస్ గుప్తా మిట్టపల్లి శ్రీనివాస్,బందిలి పెద్ద సైదులు,చెన్నయ్య, మంచుకొండ శ్రీనివాస్, గోవిందు,పాండు నాయక్ మధు, భాస్కర్ రెడ్డి,బచ్చు వెంకన్న, శ్రీనివాస్ పూజారులు రమణశర్మ, మురళి,వెంకటాచార్యులు, భీష్మాచారి,ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీకి మహిళా ముఖ్యమంత్రి కావడం అభినందనీయం

## ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు ఆర్య వైశ్య సంఘం నాయకుల అభినందనలు

## కులదేవత కన్యక పరమేశ్వరి దేవికి పాలాభిషేకం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** దేశ రాజధాని ఢిల్లీకి ఆర్యవైశ్య సంఘానికి చెందిన మహిళ రేఖా గుప్తా ముఖ్యమంత్రి కావడం నిజంగాఅభినందనీయమని, కోదాడ పట్టణ ఆర్య వైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ పీఠానికి మహిళ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా కోదాడ పట్టణంలో వంగవీటి శ్రీనివాసరావు, ఓరుగంటి పురుషోత్తం, జల్లా జనార్ధన్ ఆధ్వర్యంలోఆర్యవైశ్యుల కులదేవత కన్యకా పరమేశ్వరి వాసవిదేవి అమ్మవారి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. అనంతరం బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులుమాట్లాడుతూ...మహిళలకు సమచిత స్థానం కల్పించడంలో బిజెపి పార్టీ ముందుంటుందన్నారు. హిందూ భావజాలాన్ని, సనాతన ధర్మాన్ని పాటించే ఏకైక పార్టీ బిజెపి మాత్రమే అన్నారు. గత కొంతకాలంగా ఢిల్లీ అవినీతి రాజకీయాలతో అభివృద్ధి లేక కుంటూ పడిందని దేశ రాజధాని అభివృద్ధి నోచుకోకపోతే ప్రపంచవ్యాప్తంగా ఆ ప్రభావం పడుతుందని, ఢిల్లీ ప్రజలు మేల్కొని బిజెపి పార్టీకి ఓటు వేసి అభివృద్ధి చేసే బిజెపికి అవకాశం కల్పించారని పేర్కొన్నారు. తెలంగాణలో కూడా బిజెపి విజయకేతనం ఎగరవేయబోతుందని, త్వరలో జరిగే స్థానిక సంస్థలతోపాటు భవిష్యత్తులో జరిగే సార్వత్రిక ఎన్నికలలో కూడా బిజెపి పార్టీ సత్తా ఏంటో చాటుతామన్నారు. త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో కూడా కోదాడ పట్టణంలో పలు వార్డులలో ఆర్యవైశ్య సంఘం సభ్యులకు అవకాశం కల్పించాలని తప్పనిసరిగా గెలిపించి చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రామ్మూర్తి నాగేశ్వరరావు సతీష్ సుధాకర్ కుక్కడపు బాబు, చల్లా శేఖర్, చల్లా వెంకటేశ్వర్లు, వెంపటి రంగారావు, ఓరుగంటి కిట్టు, రవి, హనుమంతరావు, వినాయకరావు, అప్పారావు, ఈశ్వరరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులని గెలిపించాలి

## ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):**ఫిబ్రవరి 27 న జరిగే వరంగల్,ఖమ్మం,నల్లగొండ,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ అగ్రకులాలే ఆధిపత్యం చెలాయిస్తూ ఎన్నికల్లో బీసీలను ఓట్లు వేసే యంత్ర పరికరాలుగా వాడుకుంటున్నారని విమర్శించారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణను చేపడతామని ఇచ్చిన హామీ మేరకు చేపట్టి తూతూ మంత్రంగా చేపట్టి బీసీలను 42 శాతం చూపించడంతో బీసీ జెఏసి,బీసీ సంఘాల, పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం మరలా కులగణన చేయించడం ఎంబీసీ,బీసీ సంఘాల విజయమేనని అన్నారు.బీసీల్లో విప్లవం రాబోతుందని ఎన్నికల్లో అన్ని పార్టీలు పావులుగా వాడుకొని మోసం చేస్తున్నాయని తెలిపారు.బీసీలకు సంవత్సరానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని,ఈడబ్ల్యూసి పేరుతో అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ విద్యార్థులకు మొండి చేయి చూపుతున్నారని దుయ్యబట్టారు.బీసీ




విద్యార్థులకు ఉన్నత విద్య కు పది లక్షల రూపాయలను ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాలు,బీసీ మేధావులు,బీసీ పట్టభద్రులు ఐక్యమై బహుజన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు,ఐక్యమై రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చాంద్ పాషా,కుంభం నాగరాజు,వల్లాల సైదులు,ఆవుల అంజయ్య,కుంభ వెంకన్న,వట్యాల శేఖర్,బడ ుగుల నాగార్జున,జానకి రాములు,సుమన్,పంతులు,గుంటూరు విజయ్,పెద్దబోయిన లింగయ్య,రాగం లింగయ్య,బోడపట్ల మధు,తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్య సేవలు లేక పేదల బాధలు వర్ణనాతీతం

## - 50 పడకల ప్రభుత్వ దవాఖానను ఏర్పాటు చేయాలని వినతి

## - సిపిఎం డిమాండ్



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో అత్యవసర వైద్య సేవలు లేక హైదరాబాద్ కు ప్రాణాలను హరిచేతిలో పట్టుకొని వెళ్లాల్సి వస్తుందని ఆ పేద ప్రజల బాధలు వర్ణనాతీతం అని సిపిఎం నాయకులు వాపోయారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పేరు ప్రఖ్యాతలు గాంచి నిత్యం పర్యాటకులతో సందడిగా ఉండే పోచంపల్లి మండల కేంద్రంలో కనీసం అత్యవసర వైద్య సేవలు లేవని అన్నారు. పోచంపల్లి మండల కేంద్రంలో ప్రస్తుతం ప్రభుత్వ దవాఖానలో ఆరు పడకలు మాత్రమే ఉన్నాయని వైద్యులు సాయంత్రం సమయంలో అందుబాటులో ఉండకపోవడంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ దవాఖానకు వెళ్లి లక్షల రూపాయలను దారపోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పోచంపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గసభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి నాయకులు జంగారెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిఓ,ఎపిఓ,ఓపిఒ,యమ్ఓ లకు ..

# ఎమ్మెల్సీ ఓటింగ్ పై శిక్షణ తరగతులు



### ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):** ఎన్నికల విధులను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో పిబ్రవరి 27 న నిర్వహించబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పి ఓ,ఎ పి ఓ,ఓ పి ఒ,మైక్రోఅబ్జర్వర్ లకు నిర్వహించిన శిక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పిబ్రవరి 27 నాడు నిర్వహించడం జరుగుతుందని ఎ ఒక్కరికి విధుల నుండి మినహాయింపు లేదని అందరు తప్పనిసరిగా హాజరు కావాలని విధుల పట్ల ఎవరు అలసత్వం వహించరాదు అని సూచించారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పింక్ కలర్ బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహిస్తారని,బ్యాలెట్ పేపర్ పై ప్రాధాన్యత ప్రకారం ఎలక్షన్ కమిషన్ వారు ఇచ్చే వైలేట్ స్కెచ్ పెన్ తో మాత్రమే పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3..... ఎక్స్ట్రా/రోమన్ అంకెలు సీరియల్ ప్రకారం వేయాలని,మధ్యలో అసంపూర్తిగా నెంబర్లు వేసిన,పేర్లు రాసిన,తెలుగు ఇంగ్లీష్ అక్షరాలతో రాసిన ఓటు చెల్లదు అని అన్నారు.పిబ్రవరి 26 నాడు ఉదయం 7 గంటల కే సిబ్బంది అందరు బ్యాలెట్ పంపిణి కేంద్రాలకి చేరుకోవాలని,అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రం కు సంబంధించి ఓటర్ల జాబితా,అన్ని ఫారం లు,బ్యాలెట్ పేపర్లు,బ్యాలెట్ బాక్స్ లు,ఎలక్షన్ సామాగ్రి,ఇండెలీబుల్ ఇంక్ బాటిల్ లాంటివి అన్ని ఉన్నాయో లేవో జాగ్రత్తగా పరిశీలించి నిర్ధారణ చేసుకోవాలని లేకపోతె అధికారులకు తెలియపర్చాలని అన్నారు.సిబ్బంది ఎలక్షన్ సామాగ్రి తీసుకొని ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన బస్సు ద్వారానే ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి పి ఓ,ఎ పి ఓ,ఇద్దరు ఓ పి ఓ లు అనే నలుగురు సిబ్బందిని కేటాయిస్తారని పి ఓ పోలింగ్ కేంద్రానికి మొత్తం సూపర్ వైజ్ చేయాలని,ఎ పి ఓ మార్కెడ్ కాఫీ కి ఇంచార్జి గా ఉంటూ పురుషులకి రెడ్ పెన్ తో అండరు లైన్ గీయాలనీ,స్త్రీ ఓటర్లకి అండరు లైన్ తో పాటు సీరియల్ నంబర్ టిక్ కొట్టాలని,థర్డ్ జెండర్ లకి అండరు లైన్ తో పాటు స్టార్ మార్క్ పెట్టాలని తెలిపారు.ఫస్ట్ ఓ పి ఓ ఎలక్షన్ కమిషన్ ఇండెలీబుల్ ఇంక్ తో ఎడమ చేతి చూపుడు వేలుపై చర్మం నుండి గోరు వరకు గీత గీయాలనీ అలాగే బ్లైయిండ్ ఓటర్లు వస్తే వారితో పాటు కంపానీయన్ ని అనుమతించి బ్లైయిండ్ వారికి ఎడమ చేతి చూపుడు వేలుకి,కంపానియన్ కి కుడి చేతి ఎడమ వేలుకు ఇండెలీబుల్ ఇంక్ తో గుర్తు పెట్టాలని అన్నారు.2వ ఎ పి ఓ బ్యాలెట్ పేపర్ కి ఇంచార్జి గా ఉంటారని ఓటర్ తో కౌంటర్ ఫైల్ మీద సంతకం /వేలు ముద్ర తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ సూచించిన 16 డాక్యుమెంట్ల లో ఏదైనా అనుమతించవచ్చు అని ఓటర్ ఓటర్ కార్డు తెస్తే ఈ పి అని,వేరే గుర్తింపు కార్డు తీసుకవస్తే చివరి 4 నెంబర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.పిబ్రవరి 27 నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం లో ఎలాంటి రాజకీయ ప్రచారాలు చేయరాదని,200 మీటర్ల దూరం లో పోలింగ్ స్లిప్స్ ఇచ్చుకోవచ్చని తెలిపారు.పోటీ చేసే అభ్యర్థి ముగ్గురు ఎజెంట్స్ ని నియమించుకోవచు కానీ ఒక్కసారి ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందని మరో ఇద్దరు బయట ఉండాలని తెలిపారు.పోలింగ్ కేంద్రం లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాతో కూడిన ఫారం 7 %దీ% ని అతికించాలని ఉదయం 7:30 గంటలకు పోలింగ్ ఏజెంట్ లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించి వారి సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని చూపించి ఏజెంట్స్ సంతకాలు తీసుకొని బ్యాలెట్ బాక్స్ సీల్ చేసి 8:00 గంటలకి పోలింగ్ మొదలు పెట్టాలని సూచించారు.ప్రతి 2 గంటలకి ఒక్కసారి పోలైనా ఓట్లు సంఖ్యను పి ఓ డైరీ లో నమోదు చేసుకుంటూ ప్రిసైడింగ్ అధికారి పై అధికారులకి తెలియజేయాలనీ సాయంత్రం 4:00 గంటలకి ఓటు వేయటానికి పోలింగ్ కేంద్ర ఆవరణలో ఓటర్లు క్యూ లో నిల్చొని ఉంటే వారికి చివరి నుండి మొదటి వ్యక్తికి సీరియల్ ప్రకారం నెంబర్లు ఇవ్వాలని తెలిపారు.తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు మధ్యాహ్న సమయానికే వంద శాతం పోల్ అయినా కానీ సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్ కేంద్రాలు మూసివేయకూడదని సాయంత్రం 4:00 గంటల తర్వాత ఎజెంట్స్ సమక్షంలోనే బ్యాలెట్ బాక్స్ లు సీల్ చేసి ఎజెంట్స్ కి ఫారం -16 ఇచ్చి ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ రిసీవింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు.ఫారం 14 ద్వారా ఛాలెంజ్ ఓటు నమోదు చేయాలని,ఫారం 15 ద్వారా టెండర్ ఓటు నమోదు చేయాలని,విజిటర్స్ ఎవరైనా వస్తే వారితో సంతకం తీసుకోవాలని,అధికారులు ఖచ్చితంగా ఐ డి కార్డులు ధరించాలని,పోలింగ్ కేంద్రం లోకి మొబైల్,ఆయుధాలు అనుమతి లేదని కంపార్ట్మెంట్ ని వీడియో తీయకూడదని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.తదుపరి పి పి టి ద్వారా ఎలక్షన్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణ గురించి క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమం లో ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు,డి టి వేణు,ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్,వెంకటేశ్వర్లు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాతృభాషతోనే మనో వికాసం
## మండల విద్యాధికారి నాగయ్య



**నకిరేకల్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)** శిశువు మనోవికాసానికి, భావ వినిమయానికి మాతృభాషకు మించిన సాధనం లేదని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తాటికల్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో తెలుగు భాష పై విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన బాల సభ అందరినీ అలరించింది. బాల సభకు పొల్లెగోని నాగసాయి అధ్యక్షత వహించగా ప్రముఖ కవి అవుసుల భాను ప్రకాష్ రాసిన ట్రెండింగ్ పద్యాల పుస్తకాన్ని ఆకిటి ఆశ్రిత ఆవిష్కరించింది. ఆరవ తరగతి విద్యార్థి మేడ శశివర్ధన్ పుస్తక సమీక్ష చేశారు. వక్తలుగా విద్యార్థులు అనేక విషయాలను వివరించారని ఎంఈఓ కొనియాడారు. బాలసభలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి నూకల జానయ్య, ఆఫీస్ సబార్డినేట్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఎస్సై పి.బాబు

**మఠంపల్లి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం కు చెందిన భూక్య లక్ష్మణ్ అను వ్యక్తి ట్రాక్టర్ నందు అక్రమంగా ఇసుక రవాణా చేయుచుండగా మఠంపల్లి ఎస్సై బాబు పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అన్నారు. రెవెన్యూ శాఖ మరియు మైనింగ్ వారి అనుమతి ఉన్న వారికి మాత్రమే ఇసుకను రవాణా చేయాలని అన్నారు.ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకొనబడతాయి అని ఈ సందర్భంగా ఎస్సై బాబు తెలిపారు

# వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చెస్తా

**నకిరేకల్ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)** నకిరేకల్ మున్సిపాలిటీలో 18 వార్డు సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని 18వ వార్డు కౌన్సిలర్ దైద స్వప్న, రవీందర్ తెలిపారు. శుక్రవారం 18వ వార్డు లో నెలకొన్న మంచినీటి సమస్య, పారిశుద్ధ్య సమస్య, దోమల సమస్య, వీధి దీపాల సమస్యలను వార్డు కౌన్సిలర్ దృష్టి కి తీసుకువెళ్లగా వారు స్పందించి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల లతో వార్డు లో డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేయించి దోమలనివారణ కోసం దోమలమందు ఫాగింగ్ చేయించి, విధి దీపాల ను రిపేర్ చేయించారు.

# రైతుల సంక్షేమమే నా ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాలోతు బాబు నాయక్



**మఠంపల్లి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం మంచ్యతండా గ్రామంలో ఆయుకట్టు చివరివరకు సాగునీరు వస్తున్నప్పటికి కాలువలో నాచు పేరుకు పోవడంతో పొలాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం రైతుల ద్వారా తెలుసుకొన్న కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాలోతు బాబు నాయక్ తన స్వంత ఖర్చులతో కూలీలను ఏర్పాటు చేసి నాచును తొలగించడం జరిగింది.ఈసందర్భంగా పలువురు గిరిజన రైతులు మాట్లాడుతూ రైతు కష్టం తెలిసిన రైతుబిడ్డ మాలోతు బాబు నాయక్ అని అలాంటి వ్యక్తి తమ తండా వాసి కావడం తమ అదృష్టంఅని అన్నారు.ప్రతి విషయంలో బాబునాయక్ కు తాము అండగా ఉంటామన్నారు.

## కన్న తండ్రి కాల యముడు అయ్యాడు

### 20 సంవత్సరాల జైలు,రూ. పది వేల జరిమానా



**నల్గొండ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)**కన్న కూతురు పై అత్యాచారం చేసిన కసాయి తండ్రికి అత్యాచారం మరియు పోక్సో కేసుల ఫాస్ట్ ట్రాక్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కులకర్ణి విశ్వనాథ్ దిలీప్ రావు తగిన శిక్ష విధించారు.ఈ కేసులో 20 సంవత్సరాల జైలు, రూ. పది వేల జరిమానా విధించారని నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. 2023 డిసెం బర్ 14వ తేదీన నిందితుడు కట్టంగూర్ మం డలం మునుకుంట్ల గ్రామానికి చెందిన అక్కెనపల్లి ఆంజనేయులు 6 వతరగతి చదువుతున్న తన సొంత కుమార్తె ను ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో అత్యాచారం చేసి ఎవ్వరికీ చెప్పవ ద్దని బెదిరించాడు. తన తల్లి పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి గమనించి అడగ గా, కూతురు జరిగిన విషయం వివరిం చింది. వెంటనే తల్లి కట్టంగూర్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయ డంతో నిందితుడు అక్కనపల్లి ఆంజనేయులుపై కేసు నమోదు చేశారు.ఆ తర్వాత సమగ్ర విచారణతో సరైన ఆధారాలను కోర్టుకి సమర్పించగా నిందితుడిని న్యాయమూర్తి దోషిగా నిర్ధారించి 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. సదరు కేసులో సరై న ఆధారాలు సేకరించి కోర్టులో ఛా ర్జ షీట్ దాఖలు చేసిన అప్పటి ఇన్వెం ్టిగేషన్ ఆఫీసర్స్ ఎస్.రాఘ వరావు, సి.శ్రీనివాస రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీ స్, డి.రాజు ఎస్సై, ప్రస్తుత సిఐ కొండల్ రెడ్డి, ఎస్సై ఎం.రవీందర్,ఏపీపీ వేముల రంజి త్ కుమార్, సి డి ఓ రువ్వ నాగరాజు, ఎమ్.కల్పన, లీగల్ ఆఫీసర్, బరో సా సెంటర్, నల్గొండ అసిస్టెంట్ అడిషనల్ పి పి కోర్టు లైజెనింగ్ ఆఫీస ర్స్ పి.నరేందర్, ఎన్.మల్లికాంర్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పేపర్ల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అదనపు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్





**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తున్నందున పిఓ, ఏపీఓ, సెక్టోరల్ అధికారులు బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పేపర్ల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అదనపు రిటర్నింగ్ అధికారి జే. శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో పిఓ,ఏపిఓ, సెక్టోరల్ ఆఫీసర్లకు నిర్వహిం చిన రెండో విడత శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్స్ లు తెరవడం, మూయడం, అదేవిధంగా సీల్ చేయడం, బ్యాలెట్ పేపర్ల ను ఎలా వినియోగించాలో క్షుణ్ణంగా తెలియజేశారు. అంతేకాక స్టాట్యూటరీ మెటీరియల్, నాన్ స్టాట్యూటరీ మెటీరియల్ అన్నిటి పూర్తి గా తెలుసుకోవాలని అన్నారు. ప్రత్యేకించి పిఓ డైరీ కచ్చితంగా రాయాలని ఆయ ఎన సూచించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు, జాయింట్ కలెక్టర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి అన్ని విషయాలపై అవగాహన కల్పించారు. ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

### - ప్రతి ఇంటికి మంచినీరు అందించాలి
### - ఎంపీడీవో బొజ్జ సందీప్ కుమార్



**చౌటుప్పల్ ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి )** వేసవిలో మంచి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని చౌటుప్పల్ ఎంపీడీఓ బొజ్జ సందీప్ కుమార్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ ఎంపీడీఓ కార్యాలయం లో గ్రామీణ మంచి నీటి సరఫరాపై గ్రామపంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సందీప్ కుమార్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిలో గ్రామాలలోని ప్రతి ఇంటికీ తప్పనిసరిగా మంచి నీరు అందించాలన్నారు.గ్రామా ల్లో మరమ్మతులకు అవసరమైన పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని చెప్పారు.తాగునీటి సరఫరాకు నిర్దిష్ట సమయం కేటాయించాలని పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బొజ్జ సందీప్ కుమార్, డిఎల్ పి ఓ ప్రతాప్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ దీన్ దయాల్ , ఎంపీవో అంజిరెడ్డి, ఏఈ విశాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్వాయి సతీష్ కుమార్,పాల్వాయి రామ దేవి, చింతల శ్రీకాంత్, ఏర్పుల విజయ్ కుమార్, టి.సురేష్ కుమార్,బి.జ్యోతి, శ్రీశైలం,శివశంకర్, సురేష్, రాజేందర్ రెడ్డి, మత్స్య గిరి, కిరణ్ కుమార్, కావ్య, రామ కృష్ణ,భవాని, సరిత, ధనలక్ష్మి, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## దొంగల హల్‌చల్.. ఒకే రోజు రెండు ఊర్లలో దొంగతనం



**గరిడేపల్లి,ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):** దొంగల హల్‌చల్ ఒకే రోజు రెండు ఊర్లలో దొంగతనం చేసిన సంఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం అప్పనపేట గ్రామానికి చెందిన సోమగాని లక్ష్మి ఇంట్లో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి ఇంటి వెనుక నుంచి లోపలకి వెళ్లి ఇంటి తాళం, బీరువా పగలగొట్టి 17 గ్రాముల బంగారం,10 తులాల వెండి పట్టీలు,50 వేల రూపాయలు నగదు అలాగే గడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్ణం నాగేష్ ఇంట్లో రెండు తులాల బంగారం మరియు కోన శ్రీను ఇంట్లో 36000 రూపాయల నగదు అపహరించుకుపోయారు. మ్యారేజి మరియు వారి పనులు ముగించుకొని కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకోవడంతో అసలు విషయం తెలిసింది.దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలంలో పరిశీలించారు.ఒకే రోజు రెండు చోట్ల దొంగతనాలు జరగడంతో మండల ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయపడుతున్నారు.ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ సూచిస్తున్నారు.విలువైన బంగారు నగలు,నగదు ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్లలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు






### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):**ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్,యస్పి లుజిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెజస్ అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట ్,టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్,యస్పి సన్ ప్రిత్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి,పోలింగ్ సిబ్బంది,బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పత్రాల ముద్రణ,పోస్టల్ బ్యాలెట్ జారీ,పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు,వెబ్ కాస్టింగ్,డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు,పోలీస్ బందోబస్తు,తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 23 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు.పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని,పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు.పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న యస్పి సన్ ప్రిత్ సింగ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.ఈ వీడియో సమావేశంలో అధనపు కలెక్టర్ పి.రాంబాబు,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,కలెక్టరేట్ ఎన్నికల డిటి వేణు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సామ ఫౌండేషన్ సాయం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)**మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆశపోగు నరసింహ కుటుంబానికి డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి సామ ఫౌండేషన్ సామా మోహన్ రెడ్డి 5000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు గూగులోతు శ్రీహరి పెద్దిరెడ్డి యాదగిరి బోయిని రాజు పెద్దిరెడ్డి వినోద్ శనిగారం రమేష్ భీమగోని దేవయ్య పెద్దిరెడ్డి కిష్టయ్య చెక్క కుమార్ ధీరావత్ సందీప్ గుగులోతు నవీన్ పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా,పారదర్శకంగా నిర్వహించాలి

### తెలుగు వర్ణమాల ప్రకారం అభ్యర్థులకి గుర్తులు కేటాయించాలి

### పంచాయతీ ఎన్నికలలో ఆర్ ఓ లదే కీలక పాత్ర

### జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):**పంచాయతీ ఎన్నికలలో సిబ్బంది విధులు నిర్వహించేటప్పుడు ఎ ఒక్క అభ్యర్థికి మద్దతు తెలపకుండా నిష్పక్షపాతంగా,పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంచాయ తీ ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులకి శిక్షణ తరగతులలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడూతు పంచాయతీ ఎన్నికలలో ఆర్ ఓ లదే కీలక పాత్ర ఉంటుందని,ప్రతి 3 లేదా 4 పంచాయతీలకి ఒక్క ఆర్ ఓ ఉంటారని,అభ్యర్థుల నుండి నామినేషన్ తీసుకునేట ప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.నామినేషన్ల ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే స్వీకరించాలని తెలిపారు.అభ్యర్డులు నామినేషన్ పత్రాలు ఆర్ ఓ కి సమర్పించేటప్పుడు ఆ అభ్యర్థి పోటీ చేసే గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నారా లేదా అని పరిశీలించాలి అలాగే నామినేషన్ పత్రంలో అభ్యర్థి ఓటర్ జాబితాలో క్రమసంఖ్య,బలపర్చిన అభ్యర్థి ఓటర్ జాబితా లో క్రమసంఖ్య,నో డ్యూ సర్టిపికెట్,కుళ ధ్రువీకరణ పత్రం లాం టివి జతపర్చారో లేదో పరిశీలించుకోవాలి.నామినేషన్ల గడువు పూర్తి అయిన తర్వాత స్క్రుటిని చేసే సమయంలో అన్ని పత్రాలు జాగ్రత్తగా పరిశీలించి నిర్దారణ చేసుకోవాలని ఎన్నికల విధులు నిర్వహించేటప్పుడు చిన్న తప్పు జరిగిన ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు.పోటీ చేసే అభ్యర్థులు నిర్దారణ అయిన తర్వాత నామినేషన్ పత్రాలలో అభ్యర్డులు రాసిన పేర్లను తెలుగు వర్ణమాల ప్రకారం పరిశీలించి వారికి గుర్తులు కేటాయించాలని తెలిపారు.ఆర్ ఓ లు పోలింగ్ రోజు ఎలాంటి తప్పులు జరగకుండా పిఓ,ఎపిఓ లకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. పంచాయతీ ఎన్నికలు ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు జరుగుతాయని తదుపరి 2:00 గంటల నుండి మొదట వార్డుల ఓట్లు లెక్కింపు ప్రారంభించాలని తర్వాత సర్పంచ్ ఓట్లు లెక్కించాలని అన్నారు.తదుపరి పి పి టి ద్వారా ఎలక్షన్ ట్రైనర్స్ పంచాయతీ ఎన్నికల విధులపై వివరించారు.ఈ కార్యక్రమం లో డి పి ఓ నారాయణ రెడ్డి,ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్,వెంకటేశ్వర్లు ,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేబీఎల్ మెమోరియల్ ట్రస్ట్ అధ్వర్యంలో బల్లాలు పంపిణీ



**మఠంపల్లి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామానికి చెందిన జవ్వాజి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారుడు జవ్వాజి నవీన్ వారి తండ్రి గుర్తుగా జే వి ఎల్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అందులో భాగంగానే యాతవాకిళ్ళ గ్రామంలో పెద్దమనుషులు కూర్చోడానికి వీలుగా పలు చోట్ల రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సిమెంట్ బల్లాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జవ్వాజి నవీన్ మాట్లాడుతు రాజకీయాలకు అతీతంగా మా నాన్న పేరు మీద పుట్టిన గ్రామానికి సేవా చేయాలన్నదే నా లక్ష్యం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కల వెంకన్న,యూత్ కాంగ్రెస్ అద్యక్షులు మట్టపల్లి ప్రవీణ్ గౌడ్,మామిడి నాగయ్య,మాజీ మత్స్య శాఖ కార్యదర్శి జవ్వాజి శ్రీను,నర్రా శ్రీను, మామిడి గుర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

### సూర్యాపేట మున్సిపాల్టీ కార్యాలయంలో ..

# వేసవి కార్యాచరణ పై సమీక్ష

### త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రణాళికలు రూపొందించాలి

### అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):**సూర్యాపేట మున్సిపాల్టీ లో త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రణాళికలు రూపొదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్,మిషన్ భగీరథ (గ్రిడ్),ఇంట్రా,పబ్లిక్ హెల్త్ డిపార్ట్ మెంట్ అధికారులు మరియు 48 వార్డు ల నీటిసరఫరా లైన్ మెన్ లతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో జి ఎల్ ఎస్ ఆర్,ఈ ఎల్ ఎస్ ఆర్ ట్యాంక్ ల వారీగా జరుగుచున్న పంపింగ్ వివరాలను,రా వాటర్ పంపింగ్ వివరాలను వార్డుల వారీగా వున్న నీటిసమస్యలను లైన్ మెన్ లను అడగగా లైన్ మెన్లు తమవార్డ్ లలో వున్న నీటి సమస్యలను కలెక్టర్ కి వివరిస్తు జంక్షన్లు కలిపి నీరు ప్రెషర్ ఎక్కువ ఇవ్వాలని,పాత పైపు లైన్ల స్థానంలో కొత్త పైపులైన్లు వేయాలని,లీకేజీలుకు మరమ్మత్తులు చేపించాలని,విలీన గ్రామాలలో మిషన్ భగీరథ నీరు సరపరా చేయు ప్రాంతాలలో గ్రిడ్ వారు నిర్మాణం చేసిన వాటర్ ట్యాంక్ లు లోప్రెషర్ వల్ల నీరు ట్యాంక్ లకు ఎక్కకుండా నిరూపయోగంగా ఉన్నాయని,పట్టణంలో ప్రజలు తమ ఇండ్లలో నల్లాలకు నేరుగా మోటార్లు పెట్టటం వల్ల కొన్ని గృహాలకు నీరు సరఫరా కావడం లేదని వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ,మున్సిపల్ ఇంజనీర్లు సమన్వయం చేసుకుంటూ క్షేత్ర స్థాయి లో పర్యటిస్తూ 20 రోజులలో సమస్యలు పరిష్కరించాలని,జంక్షన్లు కలపాలని అధికారులని ఆదేశించారు.ప్రతి 15 రోజులకొకసారి వాటర్ టెస్టింగ్ చేయించి రిపోర్ట్ సమర్పించాలి అన్నారు,త్రాగునీటి సరఫరాలో మురుగు నీరు కలవకుండా చూడాలని అలాగే వాటర్ ట్యాంక్ లను శుభ్రపరచి,ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేపించాలని,ట్యాంక్ లపై మూతలు ఏర్పాటు చేయాలని,వాటర్ లైన్ మెన్ లకు డ్రెస్ కోడ్ అమలు చేయాలన్నారు.ఈసమావేశంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్,పబ్లిక్ హెల్త్ ఇఇ గిలకత్తుల సత్యనారాయణ,ఇంట్రా ఇఇ కరుణాకర్ రెడ్డి,గ్రిడ్ ఇఇ శ్రీనివాసరావు,మున్సిపల్ ఇఇ యం.కిరణ్,డి.ఈ లు సత్యారావు,ఎ.ఇ లు తిరుమలయ్య,నరేందర్,రాజిరెడ్డి,ప్రసాద్,సమ్మి తదితరులు పాల్గొన్నారు.



### మునుగోడు మండల కేంద్రంలో ...

# కలెక్టర్ త్రిపాఠి ఆకస్మిక తనిఖీలు



### - కస్తూరిబా గాంధీ విద్యాలయం, బాలికల, బాలుర హాస్టల్లు, పిహెచ్సి, తాసిల్దార్ కార్యాలయాల తనఖీ

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, మునుగోడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ, బాలికల, బాలుర వసతి గృహాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాస్టల్లో తనిఖీ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారికి అందిస్తున్న విద్య, భోజనం, తదిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని సమాజంలో మంచి స్థానాన్ని పొందాలని ఆమె చెప్పారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, రిజిస్టర్లు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.తాసిల్దార్ కార్యాలయంలో ధరణి ఫైళ్లను పరిశీలించారు. ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి తదితరులు ఉన్నారు.

